క్లుప్తంగా

యూత్ కాంగ్రెస్ నాయకులకు సన్మానం



శాలువాలతో సన్మానిస్తున్న ఎమ్మెల్యే

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బల్ల యాదేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బల్ల మహేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువా కప్పి ఆదివారం అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్యగౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిలివేరు బాలరాజు గౌడ్, విఠల్‌నాయక్, నాయకులు బొద్దుల నాగేష్, శ్రీకాంత్ ఉన్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

భువనగిరిటౌన్ : ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని 6, 8, 18, 29లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, అధికారులు, వార్డు నోడల్ అధికారులు, వార్డు సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 12న ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. పట్టణ కేంద్రంలో ఆదివారం ఆ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, గౌరవ అధ్యక్షుడు బండారు నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గొల్ల, కురుమల సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ : గొల్ల, కురుమల సమస్యలను పరిష్కరించాలని జీఎంపీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు బండారు నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఏమాత్రం పట్టించుకోవడంలేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించ తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కొండె శ్రీశైలం, బీమగోని బాలరాజు, గజ్జి పాండు, గడగంటి జంగయ్య, మల్లేశం, లక్ష్మయ్య, బీరప్ప, వెంకటేశం, భిక్షపతి, అయిలయ్య పాల్గొన్నారు.

విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షుడిగా నరేష్



బాతుక నరేష్

రామన్నపేట: యాదవ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా జనంపల్లి గ్రామానికి చెందిన బాతుక నరేష్‌ను నియమిస్తూ యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి ఆనంద్ యాదవ్‌లు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ యాదవ విద్యావంతుల వేదిక బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

గోశాలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రంలో శ్రీసారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి నిర్వహిస్తున్న గోశాలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్, బీజేపీ విశ్వ హిందూ పరిషత్, హిందూ వాహిని, బజరంగ్ దళ్, హిందూ దేవాలయ పరిరక్షణ సమితి, శ్రీరామ్ సేవా ఆధ్వర్యంలో నల్లా బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సంగు భూపతి, రాజు, శివసాయి, సందీప్, భాస్కర్, పేరపు ఆనంద్, కుండె గణేష్, సంపత్, బాలనర్సయ్య, పుప్పాల బీరప్ప, సరేష్, వీరస్వామి, నరసయ్య, మొగిలిమల్లయ్య, రమేష్, ప్రభాకర్, శివ, శేఖర్, శ్రీనివాస్, సత్యనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య బోనాలు



బోనాలతో వస్తున్న గౌడ కులస్తులు

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలో గౌడ కులస్తులు శ్రీకంఠమహేశ్వర స్వామి బోనాల వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను పసుపు కుంకుమలతో అలంకరించి ఆటపాటలతో ఊరేగింపుగా కంఠమహేశ్వర స్వామికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో జువ్వగాని స్వామిగౌడ్, మార్క సత్యనారాయణ, మాద శంకర్‌గౌడ్, జువ్వగాని శ్రీనివాస్, సుమన్‌గౌడ్, బందారపు అనిల్, జువ్వగాని భిక్షపతి, లచ్చయ్య, బందారపు నరసింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- కంపచెట్లతో దర్శనమిస్తున్న క్రీడా మైదానాలు
- తుప్పపట్టిపోతున్న క్రీడా పరికరాలు



చిన్నరావులపల్లి గ్రామ పరిధిలో చెట్లతో నిండిపోయిన క్రీడా ప్రాంగణం



చెట్ల మధ్యన ఓపెన్ జిమ్

బీబీనగర్: గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో కోట్ల రుపాయాలను వెచ్చించి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు, ఓపెన్ జిమ్‌లు నిరుపయోగంగా మారాయి. బీబీనగర్ మండలంలోని ఏ క్రీడా ప్రాంగణం, ఓపెన్ జిమ్‌ల స్థలాలు చూసినా కంప చెట్లు, పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి. యువతకు అనుకూలంగా గ్రామాలకు చెరువలో కాకుండా కొన్ని చోట్ల దూరంగా ఉండంతో అటు వైపు ఎవరూ కన్నెత్తి కూడా చూడడం లేదు. దీంతో క్రీడా పారంగణాలు బోర్డులకే పరిమితమయ్యాయి.

25గ్రామాల్లో ఏర్పాటు

మండలంలోని 34 గ్రామ పంచాయతీలు ఉండగా 25గ్రామ పంచాయతీల పరిధిలో క్రీడా ప్రాంగణాలు, 22 గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. యర్రబెల్లితండా, గొల్లగూడెం, భట్టుగూడెం, గూడూరు జియాపల్లి, కొండమడుగు, లక్ష్మీదేవిగూడెం, మక్తా అనంతరాం, మహదేవ్‌పూర్, మీదితండా పడమటిసోమారం, పెద్దపలుగుతండాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయలేదు. తక్కిన 25గ్రామాల్లో ఏర్పాటు చేసినప్పటికీ ఎక్కడా కూడా అవి వినియోగంలో లేకుండా పోయాయి. యువత అటు వైపు కన్నెతి చూడని పరిస్థితి నెలకొంది. ఓపెన్ జిమ్‌లపై సైతం యువత ఆసక్తి చూడకపోవడంతో అవి కాస్త తుప్పు పట్టి పోతున్నాయి.

క్రీడా సామగ్రి లేకపోవడంతో...

ఒక్కో క్రీడా ప్రాంగణాన్ని రూ.5.16లక్షల అంచనా వ్యయంతో జాతీయ ఉపాధి హామీ పథకం, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా ఏర్పాటు చేశారు. కానీ వాటికి సంబంధించిన క్రీడా సామగ్రి అందుబాటులో లేకపోవడంతో యువత వినియోగించుకోని పరిస్థితి ఏర్పడింది. రూ. లక్షకు పైగా వెచ్చించి క్రీడా సామగ్రిని గ్రామ పంచాయతీలకు అందజేసిన అవి అందుబాటులో లేకపోవడంతో క్రీడా ప్రాంగణాలు, ఓపెన్ జిమ్‌లు నిరుపయోగంగా మారాయి.

క్రీడా సామగ్రి ఏర్పాటు చేయాలి

గ్రామాల్లో గత ప్రభుత్వం యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు మైదానాలను ఏర్పాటు చేసినప్పటికి వాటి నిర్వహణ లేకపోవడంతో వినియోగించుకోలేకపోతున్నాం. క్రీడా సామగ్రి ఏర్పాటు చేసి క్రీడా ప్రాంగణాలు, ఓపెన్ జిమ్‌లను ఉపయోగంలోకి తెచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– జక్కి నగేష్, రాఘవాపురం

ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయాలి



మాట్లాడుతున్న బూడిద భిక్షమయ్యగౌడ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అవుతున్నా ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని.. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీలు అమలు చేసి విజయోత్సవాలు జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సీఎం స్థాయి వ్యక్తి అబద్దాలు మాట్లాడడం ఎంత వరకు సమజసం కాదన్నారు. తొమ్మిది నెలల కాలంలో సీఎం పాలనతో పూర్తిగా విఫలమయ్యారన్నారు. రైతులకు రూ. 500 బోనస్, రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయలేదన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, బీఆర్ఎస్‌పార్టీ మండల కమిటి అధ్యక్షుడు పాండు, పార్టీ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, నాయకులు రాసాల మల్లేష్, సామల వెంకటేష్,కుతాడి సురేష్, వల్లపు విజయ్, బాలరాజ్ పాల్గొన్నారు.

పందెంరాయుళ్ల అరెస్ట్

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామ శివారులో అటవీ ప్రాంతంలో కొంతమంది ఆదివారం కోడి పందేలు నిర్వహిస్తుండగా.. పక్కా సమాచారం మేరకు పోలీసులు దాడులు చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. మరికొంత మంది పోలీసులను చూసి పారిపోయారు. పందెం జరుగుతున్న ప్రాంతంలో రెండు కోళ్లు చనిపోగా మరో రెండింటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పందెంరాయుళ్ల వద్ద నుంచి 6 ద్విచక్ర వాహనాలతో పాటుగా 5 సెల్‌ఫోన్లు, 25 కోడి కత్తులు, రూ.6360 నగదు లభించిందని, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట: కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, నాయకులు

యాదగిరిగుట్ట: ఎమ్మెల్యేగా పదవీ చేపట్టిన ఏడాది కాలంలోనే ఆలేరు నియోజకవర్గంలో రూ.350కోట్ల అభివృద్ధి పనులు చేశామని.. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఏడాది పాలనలో నియోజకవర్గంలో జరిగిన పనులపై సమావేశం నిర్వహించారు. మరో రూ. 150 కోట్లతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జల యజ్ఞం ప్రారంభించి నియోజకవర్గంలో 117కు పైగా చెరువులను గోదావరి జలాలతో నింపామన్నారు. గోదావరి జలాలను చెరువులోకి మళ్లించడానికి రూ. 80లక్షల సొంత నిధులతో ఓటీలు, కాల్వల మరమ్మతులు చేసినట్లు తెలిపారు. వచ్చే ఏడాది మార్చి వరకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందిస్తామన్నారు. యాదగిరిగుట్ట టెంపుల్ సిటీపై 20ఎకరాల్లో వారం, పది రోజుల్లో మెడికల్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామన్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి కొండపైన భక్తులకు వసతులు కల్పించడంతో పాటు పాత పద్ధతులను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు చైతన్యరెడ్డి, విమల, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని చొల్లేరు గ్రామంలో రూ.1.50 లక్షల నిధులతో నిర్మించనున్న బీటీరోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందు కెళ్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని చెరువులను గోదావరి జలాలతో నింపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎరుకుల కులస్తుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

భువనగిరిటౌన్ : ఎరుకల కులస్తుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ తెలంగాణ ఆదివాసీ ఎరుకుల సంఘ రాష్ట్ర కమిటీ నాయకులు ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. శాసన మండలిలో తమ సమస్యల గురించి మాట్లాడాలని కోరారు. చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ సభలో ప్రకటించిన ప్రకారం ఆదివాసీ ఎరుకల అభివృద్ధి కోసం ప్రత్యేక ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతడి రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ,రాష్ట్ర కోశాధికారి వనం రమేష్, జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూతాడి సురేష్, కేతిరి రాజశేఖర్, దేవరాజు యాదగిరి, బాణాపురం శ్రీరాములు, లోకినీ సమ్మయ్య, మానుపాటి రమేష్, సదానందం, ఎల్బీనగర్ అధ్యక్షుడు రవికుమార్ పాల్గొన్నారు.

కురుమ సంఘ భవనం ప్రారంభోత్సవానికి తరలిరావాలి

యాదగిరిగుట్ట: ఈ నెల 14న హైదరాబాద్‌లోని కోకాపేటలో నిర్మించిన నూతన కురుమ సంఘ భవనం ప్రారంభోత్సవానికి కురుమలంతా తరలిరావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆలేరు నియోజకవర్గంలోని కురుమ సంఘం నాయకులు ఆదివారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గవ్వల నర్సింహ, జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ రేగు బాల్ నర్సయ్య, కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డుంకె బాలకృష్ణ, ఆయా మండలాల అధ్యక్షులు గుండా భాస్కర్, కోరే భిక్షపతి, కవిడే మహేందర్, పట్టణ అధ్యక్షులు కర్రె లక్ష్మణ్, కందాల కృష్ణ, రేగు సిద్దులు, పర్వతాలు, రేగు సిద్ధిరాములు, ఒగ్గు మహేష్, మిర్యాల ఐలయ్య పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం



యాదగిరిగుట్ట : బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

యాదగిరిగుట్ట: ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతర పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నర్సింహులు పిలుపునిచ్చారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈ నెల 15, 16, 17తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, మాజీ సర్పంచ్ బీమగాని రాములుగౌడ్, నాయకులు కాల్లె స్వామి, పత్తి నర్సింహులు, జమ్ము వెంకటేష్, జోగు శ్రీనివాస్, సోములు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

వలిగొండ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈ నెల 15,16,17తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిర్పంగి స్వామీ, తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, కొండే కిష్టయ్య, కలుకూరి రామచంద్రర్,బుగ్గ చంద్రమౌళి,కవిడే సురేష్,దుబ్బ లింగం పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ఈ నెల 15,16,17తేదీల్లో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఆదివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు మాట్లాడుతూ సభలకు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీశైలం,సాయి, సత్యనారయణ,బాల్ న ర్సింహ, బ్రహ్మచారి, నర్సింహ ,రమేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఈ నెల 15,16,17 తేదీల్లో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేములు భిక్షం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం జిల్లావ్యాప్త సమస్యలపై అనేక ఉద్యమాలను చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు రచ్చ గోవర్ధన్, గోపాల్‌రెడ్డి, రాచమల్ల సత్తయ్య, చెరుకు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈ నెల 15,16,17తేదీల్లో నిర్వహించనున్న జిల్లా మహా సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మండలంలోని పాటిమట్ల గ్రామంలో సీపీఎం మహా సభల వాల్ పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కురుమేటి యాదయ్య, రేగోటి అశోక్, సుగుణమ్మ, సోమయ్య, అవిలమ్మ, అశోక్, మంగమ్మ పాల్గొన్నారు.

రామన్నపేట : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఈ నెల 15,16,17తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహా సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని పద్మశాలీ కాలనీలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు కందుల హన్మంత్, పట్టణకార్యదర్శి మునుకుంట్ల లెనిన్, అప్పం లింగస్వామి, గొరిగె సోములు, గాదె నరేందర్, పల్లె సత్యం, వెంకటేశ్వర్లు, బోళ్ల వెంకన్న, అప్పం సంతోష్, గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భువనగిరి : పట్టణంలోని గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2006– 07 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషగిరిచారి, ప్రభాకర్, రమేష్, చిన్నచారి, పూర్వ విద్యార్థులు హరినాథ్, సత్తిరెడ్డి, లింగానాయక్, బాలకృష్ణ, సిద్దులు, కిషన్, రాజు, నరేందర్, మహేష్ పాల్గొన్నారు.

చేనేత సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



చౌటుప్పల్ : యాత్రకు స్వాగతం పలుకుతున్న చేనేత నాయకులు

చౌటుప్పల్ : చేనేత సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, గౌరవ సలహాదారుడు కూరపాటి రమేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన భవనంలో నిర్వహించనున్న చేనేత పడుగు పేకల ఆత్మీయ కలయికను విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన యాత్ర ఆదివారం పట్టణ కేంద్రానికి చేరుకుంది. స్థానిక నాయకులు యాత్ర బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షోభంలో కూరుకుపోయిన చేనేత రంగాన్ని గట్టెక్కించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రూ.1000కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చేనేత రుణాలను మాఫీ చేయడంతోపాటు నూతనంగా వడ్డీలేని రుణాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు గోశిక స్వామి, అధ్యక్షుడు గుర్రం నర్సింహ, కందగట్ల ఆనంద్, సుంకి రవి, జనార్ధన్, గోశిక రవి, నర్సింహ్మ, అంజయ్య, శంకరయ్య, లక్ష్మయ్య, శ్రీనివాసులు, బాలరాజు, చంద్రకాంత్ పాల్గొన్నారు.

చేనేత పథకాలను అమలు చేయాలి

భూదాన్‌పోచంపల్లి : సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయాలని పద్మశాలీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతికుమార్, ప్రధానకార్యదర్శి గంజి మురళీధర్, రాష్ట్ర నాయకుడు కూరపాటి రమేశ్‌లు అన్నారు. చేనేత పడుగు పేకల ఆత్మీక కలయికలో భాగంగా ఆదివారం పోచంపల్లిని సందర్శించారు. చేనేత కార్మికుల గృహాలకు వెళ్లి వారి జీవన స్థితిగతులను అధ్యయనం చేశారు. కార్యక్రమంలో చేనేత టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, చేనేతకార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, చేనేత జన సమాఖ్య రాష్ట్ర నాయకులు చింతకింది రమేశ్, ఏలే భిక్షపతి, శ్రీహరి, భారత భూషణం, బొమ్మ హరిశంకర్, బిట్ల గణేశ్, రుద్ర సూర్యప్రకాశ్, పొట్టబత్తిని వేణు, కటకం శ్యామ్, గుండేటి శివరాజ్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



వలిగొండ : సమావేశంలో పాల్గొన్న ఉద్యమకారులు

వలిగొండ : ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తానా యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉద్యమకారులకు నెలకు రూ. 25 వేల పింఛన్, 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగిశెట్టి క్రిష్టఫర్, రమేష్, గాజుల యాదగిరి, మిర్యాల సుగుణమ్మ, ప్రఫుల్ల రాంరెడ్డి, చంద్రశేఖర్ ప్రసాద్, మంటి లింగయ్య, మాధవి, సత్తయ్య, లక్ష్మయ్య, వెంకటేశం, యాదయ్య పలువురు నాయకలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వలిగొండ: మండలంలోని దుప్పల్లి గ్రామంలో ఆదివారం మండల కేంద్రానికి చెందిన మత్స్యాద్రి ఆస్పత్రి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యుడు సాయి కిరణ్ నర్సింహా చారి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పద్మశాలీ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్లోబల్ కంటి ఆస్పత్రి సౌజన్యంతో చేనేత కార్మికులకు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరాన్ని టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు భారత భూషణం, ప్రధానకార్యదర్శి బొమ్మ హరిశంకర్, సహాయ కార్యదర్శి బిట్ల గణేశ్, కోశాధికారి సూర్యప్రకాశ్, డైరెక్టర్లు పొట్టబత్తిని వేణు శ్యామ్, గుండేటి శివరాజ్, కూరపాటి భాస్కర్, రాజేశ్వరీ, గుర్రం హేమలత తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఆలేరురూరల్ : చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని చేనేత జౌళిశాఖ జిల్లా అధికారి ఎండీ.కామిల్ అన్నారు. ప్రజాపాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలో చేనేత కార్మికుల సంక్షేమం, చేనేత చేయూత, నేతన్న బీమా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చేనేత కార్మికులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు గుట్టరాజు, మెరుగు శ్రీనివాస్, రచ్చ హనుమంతు, సిద్దులు, గిరిప్రసాద్, రమేష్, అశోక్, పాండరి, బేతి ఆంజనేయులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు పనులకు మళ్లీ శంకుస్థాపన చేయడం తగదు



మాట్లాడుతున్న మాజీ జెడ్పీటీసీ అనురాధ

యాదగిరిగుట్ట రూరల్: గతంలో శంకుస్థాపన చేసిన పనులకే మళ్లీ శంకుస్థాపన చేయడం తగదని మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ ఆరోపించారు. ఆదివారం మండలంలోని చొల్లేరు గ్రామంలో జమ్మాపురం వెళ్లే దారిలో బీటీరోడ్డు పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలాకాన్ని ఆదివారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చొల్లేరు– జమ్మాపురం గ్రామం వరకు గత ప్రభుత్వంలో రూ. 1.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఆ పనులకు అప్పుడే శంకుస్థాపన చేసినప్పటికీ ప్రస్తుత ఎమ్మెల్యే తిరిగి శంకుస్థాపన చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. బీఆర్ఎస్‌కు గ్రామంలో మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతో రోడ్డు పనులు ప్రారంభించకుండా కాలయాపన చేసి అవే నిధులతో ఇప్పుడు శంకుస్థాపనలు చేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చొల్లేరు– జమ్మాపురం బీటీరోడ్డు పనులు చేపట్టకుండా కాలయాపన చేశారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, నాయకులు తోటకూరి నర్సయ్య, వద్దిగల బాబు, గవ్వల భాస్కర్, చిన్నం శ్రీకాంత్, మధు, బాలరాజు, మల్లారెడ్డి, శ్రీధర్, స్వామి, శ్రీశైలం, పుండరీకం పలువురు నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చౌటుప్పల్ రూరల్: మండలంలోని గుండ్లబావి గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్యకు రూ.42,500లు, చిదుగుళ్ల ఎల్లమ్మకు రూ.28వేల చొప్పున సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఆదివారం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాపురం వెంకటేష్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నందగిరి పరమేష్,పల్లె వెంకటేష్,నూకల యాదయ్య,నందగిరి సురేష్,చీకూరి రాజు,టేకుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని మొగిలిపాకకు చెందిన జడిగె నరసింహ మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి ఆదివారం నరసింహ మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో భిక్షపతి, నర్సింహ, శంకరయ్య, సత్యనారాయణ, గోపాల్, మచ్చేందర్, నరేష్ పాల్గొన్నారు.

మల్లఖంబ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులతో ట్రినిటీ స్కూల్ చైర్మన్, ప్రిన్సిపల్

చౌటుప్పల్ : మల్లఖంబ్ జాతీయ స్థాయి పోటీలకు పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. కల్వకుర్తిలోని రామాయణపేటలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్–17 విభాగంలో ఎం.సహస్ర, ఎస్.శ్రీహర్ష, అండర్–14 విభాగంలో కె.శ్రీగణేష్‌లు జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఆదివారం ప్రతిభ కనబరిచినవిద్యార్థులను పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, కోచ్‌లు గోపాల్, సుమతి అభినందించారు.





భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలో నృత్యాలు చేస్తున్న కళాకారులు



హాజరైన మహిళా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు